# బాల్యదశ నుంచే విద్యాభ్యాసాన్ని బలోపేతం చేయాలి..

– జ్ఞానజ్యోతిలో అంగన్‌వాడీలకు శిక్షణలో ఎంఈవోలు..

**కోసిగి, ఫిబ్రవరి 19(ప్రభాతవార్త):** చిన్నారులలో బాల్య పునాది దశ నుండే విద్యాభ్యాసం బలోపేతం చేయాలని మండల విద్యాధికారిణి-2 శోభారాణి అన్నారు..బుధవారం మండలకేంద్రమైన కోసిగిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకుశిక్షణ తరగతులు నిర వ్వహించారు.. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, కాత్యాయినీల ఆధ్వర్యంలో సిఆర్‌పిలు వీరికి శిక్షణ ఇచ్చారు.. ఈ సందర్భంగాఎంఈవో-2 శోభారాణి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం-2020 అమలులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రముఖ విద్యాసంస్థల సహకారంతో జ్ఞానజ్యోతి పేరుతో అంగన్‌వాడీలకలు 120 రోజుల పాటు వివిధ రకాల శిక్షణలు అందిస్తున్నామన్నారు.. ఇందులో భాగంగానే రెండోరోజు బుధవారం వివిద కార్యక్రమాలను నిర్వహించారు..ముఖ్యంగా పూర్వ బాల్యదశ నుండి విద్య పట్ల ఆవశ్యకతను కల్పించేలా ఆటపాటల కేంద్రాలుగా అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలని సూచించారు.. రాబోయే రోజులలో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు సమీప పాఠశాలలోఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు బోధన జరుగుతుందన్నారు.. ఈ శిక్షణలో పలు అంశాలపై జిల్లా రిసోర్సు పర్స న్‌లు ఈరన్న, నరసయ్యలు సవివరంగా అర్థవంతంగా వివరించారు..ముఖ్యంగా మనిషి జీవితంలో పౌండేన్ స్టేజ్ అనగా పునాది దశ అనేది చాలా కీలకమైన దశ అని అనా న్రు..ఈ దశలో అభ్యసన చేయడానికి, ఆచరణలో పెట్టడానికి, వారిలో విద్యా సామార్థ్యాలను పెంపొందించడానికి, ప్రతి ఒక్కరూ



కృషి చేయాలన్నారు..ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి విషయాన్ని శ్రద్ధగా తెలుసుకుని మన పిల్లలకు పునాది అభ్యసన, సంఖ్యాజ్ఞానంపై కృత్యాలు నిర్వహించి విద్యార్థుల్లో మంచినైపుణ్యాలను పెంపొందించాలని ఆమె కోరారు.. ఈ కార్యక్రమంలో రీసోర్సు పర్స న్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

– ప్రజాప్రతినిధులు,కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు..
– వచ్చామా వెళ్లామా అన్నచందంగా మండల మీట్..



**వెల్దుర్తి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి రంగయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరిగింది.ఆయా శాఖ అధికారులు తమ తమ శాఖల ద్వార ప్రజలకు ఏ విధంగా ఉపయోగాలు ఉన్నాయో వివరించారు.అయితే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు,కొన్నిశాఖల అధికారులు గైర్హాజరు అయ్యారు.3 నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశానికి వారు ఎందుకు రాలేదో మండల అధికారులకే తెలియాలి.వచ్చామా వెళ్లామా అన్నచందంగా మండల మీట్ జరిగింది.ఈ సమావేశంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న మాట్లాడుతూ పలుసమస్యలపై అధికారులను ప్రశ్నించారు.వేసవిరానున్న తరుణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యశాఖ సిబ్బందిని ప్రశ్నించారు.పంచాయతీ కార్యదర్శుల అటెండెన్స్‌పై ఎంపిడిఓ ఎన్నిసార్లు చెప్పాలి అని ఈ సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు.పి4 సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రంగయ్య,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,ఎంపిడిఓ సుహాసినమ్మ,డిటి గురుస్వామిరెడ్డి,ఏఓ అక్బర్‌బాష,ఇఓఆర్డీ రవికిశోర్, ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ మునెయ్య,వెటర్నరి డాక్టర్.స్వాతి,ఇసి పృధ్వీ వ్రాజ్,వైద్యసిబ్బంది నాగన్న, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సులభమైన పద్ధతులలో చిన్నారులకు విద్యాబోధన అందించడమే జ్ఞానజ్యోతి ఉద్దేశ్యం

– మండల విద్యాశాఖాధికారి సుభాన్

**పగిడ్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** సులభమైన పద్ధతుల ద్వారా 3,4,5 యేళ్లవయసుగల చిన్నారులకు విద్యాబోధన అందించడమే జ్ఞానజ్యోతి ఉద్దేశ్యమనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాలలో బుధవారం విద్యాశాఖ అధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లకు రెండవ రోజు జ్ఞానజ్యోతిపై శిక్షణాకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ కోటేశ్వరమ్మ, మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మాట్లాడుతూ అంగన్వాడీ పూర్వపు బాల్యవిద్యార్థిదశ పిల్లను అభ్యషనపై అంగన్వాడీ టీచర్లు ఆట, పాట, కథలు అభినయం, గీతాలు రైమ్స్ మొదలగునవి సుభలమైన పద్ధతుల ద్వారా అంగన్వాడీటీచర్లు విద్యను అందించేందకు వారికి ప్రత్యేకంగా శిక్షణకార్యక్రమం డిఆర్‌పిల ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. 6రోజులు ఆఫ్‌లైన్, 14రోజులు ఆన్‌లైన్ ద్వారా సంవత్సరంలో 40రోజులు 3సంవత్సరాలలో 120రోజులు శిక్షణ అంగనా వ్డీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణాకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు సర్టిఫికెట్టు ఇవ్వడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయులు కె. మధుసూధనరావు, డిఆర్‌పిలు సత్యనారాయణ, రంగస్వామి, శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ, మండలంలోని 34 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## స్వయం పాలన కోసం నిలబడిన శివాజీ మహారాజ్

: ప్రగతి స్కూలులో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ఆత్మకూరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** పశ్చిమ భారతదేశంనా మరాతా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని శివాజీ మహారాజ్ ఎదిరించారని ప్రగతి హైస్కూలు కరస్పాండెంట్ రాఘవకృష్ణ తెలియజేశారు. బుధవారం పట్టణంలోని ప్రగతి హైస్కూలు నందు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ ధైర్యం, జ్ఞానం జీవితంలో గొప్పతనాన్ని సాధించడానికి మిమ్మల్ని ప్రేరేపిస్తాయన్నారు. చరిత్రను రూపొందించిన నిజమైన నాయకుడి వారసత్వాన్ని గౌరవిద్దాం న్యాయం, స్వయం పాలన కోసం నిలబడిన శివాజీ మహారాజ్ నిర్భయస్ఫూర్తిని గుర్తు చేసుకుందాం అన్నారు. గొప్పవిజేత, దౌత్య వేతగా ఉండడమే కాకుండా అతను తన ప్రజలను జ్ఞానోదయం పొందిన పాలకుడు కూడా శివాజీ సైనిక వ్యూహాలు అతని ప్రధాన వ్యూహకర్తతో ఒకవైపు అతని పరిపాలన సామర్థ్యం అతనికి పౌర పాలకుడి హోదాను సంపాదించి పెట్టిందన్నారు. ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు రామసుబ్బయ్య, శ్రీధర్, మురళీకృష్ణ, సంజీవయ్య, ఉపాధ్యాయురాలు షేహాన, శ్యామలమ్మ, మేరి, శిరిష, రజిత, రమణమ్మ, మని, లలితా, దేవి, అర్చన, రవణమ్మ, శ్రీలక్ష్మి, సాయి శ్రీలక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలకు రూ.45కోట్లు మంజూరు

: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలకు కృతజ్ఞతలు
: మస్జీద్ ముతవల్లిల సంఘం అధ్యక్షులు నూర్‌బేగ్



**ఆత్మకూరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇమామ్, మౌజన్లకు తెలుగుదేశం ప్రభుత్వం గౌరవ వేతనాలను రూ.45కోట్లు విడుదల చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలకు మైనార్టీ నాయకుడు, మస్జీద్ ముతవల్లిల సంఘం అధ్యక్షులు నూర్‌బేగ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ 2016 సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మసీదులలో పనిచేస్తున్న ఇమామ్, మౌజాన్‌లకు నెలనెల గౌరవ వేతనం చెల్లించే పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. 2024 - 2025 సంవత్సరానికి గాను రూ.45కోట్లు మంజూరు చేసి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రాష్ట్రంలోని ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజాన్‌లకు రూ.5వేల చొప్పున నెలకు గౌరవ వేతనం 2024 ఏప్రిల్ నుండి అమలు చేస్తుందన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో 160 మస్జీదుల ఇమామ్, మౌజాన్‌లకు ఒక్కొక్క మస్జీద్‌కు ఒక నెలకు రూ.15వేలు చొప్పున 6నెలల గౌరవ వేతనాలు మంజూరు అయినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతిరైతు రైతు విశిష్ట గుర్తింపు కార్డును నమోదు చేసుకోవాలి

– గ్రామాల్లో పొలంబడి కార్యక్రమం – ఏఓ హేమసుందర్‌రెడ్డి

**గడివేముల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త;** మండలంలోని కొరటమద్ది, దుర్వేసి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏఓ హేమసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కందులు కనీస మద్దతు ధరపై నాఫెడ్ సహకారంతో ఏపీ మార్కెట్ ద్వారా ఒక క్వింటం రూ.7550 చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. వీటికి సంబంధించి రైతులు కందుల కొనుగోలు రిజిస్ట్రేషన్ ఆర్ఎస్‌కే సిబ్బంది వద్ద చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియను రైతుసేవా కేంద్రం సిబ్బంది దగ్గరకు రైతులు వెళ్లి తమ ఆధార్ కార్డు, ఆధార్ లింకు అయిన ఫోన్ మరియు పాసు పుస్తకం తీసుకుని వెళ్లి ఆ విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు విశిష్ట గుర్తింపు కార్డును నమోదు చేయించుకుంటే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు వర్తిస్తాయన్నారు. భూములు కలిగిన ప్రతిరైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వెల్దుర్తిలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తెదేపా నాయకుల ఫిర్యాదు



**వెల్దుర్తి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త :** వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం వైకాపా రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై పత్తికొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రైతుసంఘం అధ్యక్షులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు ఫిర్యాదు చేశారు.ఈ సందర్బంగా వెంకటరాముడు మాట్లాడుతూ ఈనెల18న విజయవాడలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగిందన్నారు.ఐఏఎస్,ఐపిఎస్ అధికారులను కించపరుస్తూ బెదిరింపులతో రెచ్చగొట్టే ధోరణిలు మాట్లాడుతున్నారన్నారు.పోలీసులపై ఇలా మాట్లాడడం తగదన్నారు.ఈ విషయంపై తాను ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తెదేపా నాయకులు శ్రీనివాసులు,మనోహర్ ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై వామపక్ష పార్టీల నాయకుల నిరసన

– ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపయోగపడని బడ్జెట్ : సీపీఎం నాయకులు

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను వ్యతిరేకించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రామాంజనేయులు, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సీపీఐ జిల్లా కార్యదర్శిసభ్యులు అజయ్‌బాబు, జిల్లా నాయకులు లక్ష్మిరెడ్డి, పట్టణ కార్యదర్శి సుదర్శన్ అన్నారు. ఈ మేరకు బుధవారం వారు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలపై ప్రభుత్వాలు మోయలేని భారాలు మోపుతున్నాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, విభజన హామీలు ఒకటి కూడా మలు చేయలేదన్నారు. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణణ గురించి, విశఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపేస్తామనిగానీ, బడ్జెట్ ప్రసంగంలో లేకపోవడం బాధాకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రనికి నిధులు రాబట్టడంలో కూటమి ప్రభుతవ ం ఒత్తిఇ తీసుకురావడానికి వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈరన్న, గోపాల్, తిప్పన్న, కృష్ణమూర్తి, నాగరాజు, వీరారెడ్డి, వీరేష్, వెంకటేష్, సీపీఐ నాయకులు బసాపురం గోపాల్, విజయ్, రాజు, లక్ష్మినారాయణ, ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం సరఫరా చేస్తే జైలుకే...

– ఎక్సైజ్ సీఐ సైదుల్ – 480 ప్యాకెట్ల కర్ణాటక మద్యం స్వాధీనం



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త;** కర్ణాటక మద్యం సరఫరా చేసినా, అమ్మినా అలాంటివారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సైదుల్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం సిరుగుప్ప రోడ్డులో అక్రమంగా స్కూటీపై కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఆదోనికి చెందిన బోయ నాగరాజు, అలిగే రాములను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి స్కూటీ, 480 (90ఎం.ల్) కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని చెప్పారు. ఎప్పటికప్పుడు కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు.

## మత సామరస్యం చాటుకున్న ముస్లిం సోదరుడు నబి రసూల్



**ఆత్మకూరు,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** శివ దీక్ష చేస్తున్న స్వాములకు సేవ చేయడం సంతృప్తినిచ్చిందని ముస్లిం సోదరుడు నబి రసూల్ అన్నారు. బుదవారం పట్టణంలోని శివాలయంలో 150 మంది శివస్వాములకు భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా నబి రసూల్ వడ్డించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కుల, మతాల బేద లేకుండా అందరు కలసి కట్టుగా ఉండాలని తెలిపారు. 40 రోజుల పాటు దీక్ష చేస్తున్న శివస్వాములకు నా వంతుగా ఒక పూట భిక్ష ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. శివస్వాములు అందరు ముస్లిం సోదరుడు నబి రసూల్‌ను అభినందించారు.

## పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు

**గడివేముల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శివాలయంలో బుధవారం శివనామస్మరణతో మార్మోగింది. శివమాలధారులు శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామ స్మరణలతో మాలలు ధరించి భక్తి పారవశ్యంతో నిష్టగా పూజలతో కొనసాగిన శివస్వాములు ఇరుముడి కట్టుకుని శిరసుసపై ఉంచుకుని కాలినడకన శ్రీశైలం భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామివార్ల ఆలయానికి బయలుదేరారు. గడివేముల గ్రామంలోని అన్ని ఆలయాల్లో పూజలు నిర్వహించి, కాయ కర్పూరం సమ్మపంచి, గ్రామ పురవీధులగుండా శివనామస్మరణలతో, భక్తిశ్రద్ధలతో ముందుకు కదిలారు. 41 రోజులు శివదీక్ష మాలను ధరించి, దీక్ష సమయంను పూర్తి చేసుకుని శ్రీశైలం మల్లికార్జునస్వామి సన్నిధికి వెళ్తుండడం చాలా సంతోషంగా ఉందని శివస్వాములు తెలిపారు. కాలినడకన రెండు రోజుల్లో శివయ్య సన్నిధికి చేరుకుని భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుంటామన్నారు. శివరాత్రి పండగ అనంతరం పవిత్ర శివమాల విరమణ చేస్తామని శివస్వాములు తెలిపారు.

## రాయలసీమ మాలల గర్జన సభను విజయవంతం చేయండి

**కొత్తపల్లె, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఈనెల 23న జరిగే రాయలసీమ మాలల గర్జన సభను రాయలసీమ జిల్లాల్లోని మాలలందరు పాల్గొని విజయవంతం చేయాలని సమతాసైనికల్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సగినెల సురేష్, మండల అధ్యక్షుడు నేరేడు పుల్లయ్యలు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని గువ్వలకుంట్ల లింగాపురం, శివపురం, సింగరాజుపల్లె వీరాపురం, గోకవరం, నందికుంట, ఎదురుపాడు, కొక్కెరంచ్చ, కొత్తమాడుగుల గ్రామాల్లో హాలో మాల ఛలో కర్నూలు రాయలసీమ మాలల యుద్ధ గర్జన కరపత్రాలను పంపిణి చేశారు. ఈసందర ్బంగా వారు మాట్లాడుతూ 23వ తేది కర్నూలు పట్టణంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ మాల సంఘాల జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించే ఈసభను మాలలందరు విజయవంతం చేయాలన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి మహోత్సవ శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు

– పోలీసుశాఖ ఆధ్వర్యంలో బందోబస్తు
– పోలీసు సిబ్బందికి డ్యూటీలను అలాట్‌మెంట్ చేసిన ఏఎస్పీ



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి19, ప్రభాతవార ;** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి మహోత్స వ శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. ఈ శోభాయాత్ర సందర్భంగా డీయస్పీ హేమలత ఆధ్వర్యంలో ఏఆర్ మరియు సివిల్ సిబ్బంది, ఆఫీసర్స్ అండ్ మెన్‌కి డ్యూటీలను అలాట్‌మెంట్ చేశారు. అలాగే ప్రతిఒక్క పాయింట్‌ను పర్స నల్‌గా విజిట్ చేసి అక్కడ వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐలు శ్రీరామ్, గంటా సుబ్బారావు, నల్లప్ప, ఎస్ఐలు నాగేంద్ర, పోలీసులు పాల్గొన్నారు.

## వైభవంగా బంగారమ్మ పెద్దమ్మ ఊరు దేవర



**ఆస్పరి,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** మండల పరిదిలోని ముత్తుకూరు గ్రామంలో బుధవారం శ్రీబంగారమ్మ, పెద్దమ్మ అవ్వ దేవతల ఊరు దేవర గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారు జామున గ్రామ దేవతలకు ప్రజలు క్షీరాభిషేకాలు, కుంకుమార్చనలు, పుష్పార్చన పూజలు చేశారు. గ్రామ దేవతలకు అవ్వలకు చంద్రశేఖర్‌రెడ్డి ఇంటి నుండి కుంభోత్సవాన్ని మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయాలకు వచ్చి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే పెద్ద పోతును బలిదానం ఇచ్చారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటి నుండి కుంభోత్సవాలు ఊరేగింపుగా వెళ్ళి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి చల్లగా చూడమ్మ అనిఇ వేడుకున్నారు. ఊరుదేవరా మహోత్స వ కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి, వైకాపా రాష్ట్ర నాయకులు వైకుంఠం మల్లికార్జున, లూరు టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ తనయుడు యువనేత గిరి మల్లేష్‌గౌడ్‌లు వేరువేరుగ పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయా పార్టీల నాయకులు వారికి ఘనస్వాగతం పలికారు. దేవర సంధర్బంగా ఎలాంటి అవాంచనీఈయ సంఘటనలు జరగకుండా సి.ఐ.మస్తాన్‌వలి ఆధ్వర్యంలో గట్టి భంధోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోజాక్షప్ప, ఎం.పి.టి.సి.మల్లి, సాగునీటి సంఘం చైర్మన్ గోపాలరెడ్డి,మాజీ సర్పంచ్ కష్టారెడ్డి, వైసిపి మండల కన్వనర్ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ షాప్‌ను ప్రారంభించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బేతంచెర్ల రహదారి నందు ఏర్పాటుచేసిన నూతన మహేశ్వరి ఆగ్రో ఏజెన్సీ ఫెస్టిసైడ్స్ ఫర్టిలైజర్ సీడ్ విత్తనాల దుకాణాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సి ంగ్ చైర్‌పర్స న్ బీసీ ఇందిరారెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని మీరాపురం గ్రామానికి చెందిన బండి శివకుమార్‌రెడ్డి నూతనంగా ఫర్టిలైజర్స్ వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దీన్ని బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఏదో ఒక రకంగా ముందుకు రావాలన్నారు. అలాగే ప్రతి యువత తమ తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుచుకుంటూ ముందుకు సాగాలన్నారు. బనగానపల్లె పట్టణం వా ్యపారానికి అనువైందని కావునా వ్యాపారస్తులు బనగానపల్లెలో తమ వ్యాపారాలను ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నారని అలాంటి వ్యాపారస్తులు బీసీ కుటుంబం ఎల్లప్పుడు ప్రోత్స హిస్తుందని ఆమె తెలిపారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, టీడీపీ నాయకులు బాలఈశ్వర్‌రెడ్డి, బండి కుమార్‌స్వామిరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, బత్తుల నారాయణరెడ్డి, చంద్రహాస్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ గుండం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో వెలసిన శ్రీ గుండం ఆంజనేయస్వామి క్షేత్రం వద్ద నూతనంగా నిర్మించిన దక్షిణమూర్తి నవగ్రహ ఆలయ విగ్రహ ప్రతిష్ఠోత్స వాలు బుధవారం వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమం ఇటికా ్యల గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు ఓ.బాలిరెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారికి సంప్రదాయబద్ధంగా శిఖర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, కలశ ప్రతిష్ఠ కార ్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలిరెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు బుధవారం ఫౌండేషన్ లెవల్ శిక్షణ తరగతులు నిర్వహించారు. కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాస్థాయి రిసోర్స్ పర్స న్ అంగన్‌వాడీ కేంద్రాల్లో విదా ్యబోధన మరియు ఇతర అనేక అంశాల పై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు మండల విద్యాధికారి అబ్దుల్ కలాం తెలియజేశారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకులు

**అవుకు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** హిందువుల ఆరాధ్య దైవమైన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను అవుకు మండల జనసేన కార్యకర్తలు ఘనంగా నిర్వహించి మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ 1630వ సంవత్స రంలో మహారాష్ట్ర రాష్ట్రంలోని శివనేరి కోటలో జన్మించారని తెలిపారు. హిందు సా మ్రాజ్య స్థాపన కోసం కృషిచేసి పోరాడిన వీరుడు ఛత్రపతి శివాజీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజిత్‌రెడ్డి, ఏ.వి.ప్రసాద్, జనార్దన్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జీవితం.. నేటితరం యువతకు స్ఫూర్తిదాయకం..

– ఘనంగా చత్రపతి శివాజి జయంతి వేడుకలు..

**కోసిగి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** మరాఠి యోదుడు ఛత్రపతి శివాజి జీవిత చరిత్ర నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని పలువురు వక్తలు పేర్కొనా న్రు.. ఛత్రపతి శివాజిజయంతి వేడుకలను బుధవారం కోసిగిలోని సిద్దారుడా మఠం ఆవరణంలో ఛత్రపతి శివాజీ సేవా సమితి ఆధ ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ జయంతి వేడుకల సందర్బంగా ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర ్వహించారు.. అనంతరం వివిధ రాజకీయ నాయకులువైకాపా జిల్లా కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్న, మాజీ సొసైటి అధ్యక్షులు మఠం మహంతేష్ స్వామిలు హాజరై ప్రత్యేక పూజలనునిర్వహించారు.. శివాజీ దేశానికి చేసిన సనాతన ధర్మం గురించి వివరించారు.. అలాగే నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి కూడ తనఅనుచరులతో కలసి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.. వీరితో పాటు మండల టీడీపీ నాయకులు ముత్తారెడ్డి, రామిరెడ్డి,వక్రాణి వెంకటేశ్వర్లు, జ్ఞానేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శివాజీ భవానిదేవి భక్తుడని, తన సామ్రాజ్యంలోనిఅన్ని మతాలనఉ సమానంగా చూసేవాడన్నారు.. హిందు దేశమైన భారతదేశంలో హిందువులను ఏకతాటిపైకి తీసుకొచ్చి సనాతన ధర్మాన్ని కాపాడినమహోన్నత వ్యక్తిఅని కొనియాడారు.. అందుకే ఛత్రపతి శివాజీ జీవితం ప్రతి యువతకు ఆదర్శం కావాలని కోరారు..అనంతరం సాయంత్రం ఛత్రపతి శివాజీ శోభయాత్రను కొనసాగించారు.. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ సేవా సమితి సభ్యులు అరివిల్లి బసవరాజు, జిమ్ వెంకటేష్, వీరేష్, నాయుడు,మల్లికార్జున, రాజు, తదితరులు పాల్గొనా న్రు..

## రుణాల దరఖాస్తుల పరిశీలన

**చాగలమర్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** మండలకేంద్రమైన చాగలమర్రిలోని మండలపరిషత్ కార్యాలయంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న బిసి,కాపు, తదితరుల దరఖాస్తులను ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, బ్యాంకు అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఓబిఎన్ఎంఎస్ ఆన్‌లైన్ ద్వారా 489 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తుల పరిశీలనకు 257మంది హాజరయ్యారన్నారు. ఓబిఎన్ఎంఎస్ ద్వారా మండలంలో బిసి కార్పొరేషన్ 58యూనిట్లకు రూ.118.5లక్షలు, వెనుకబడిన తరగతుల సర్వీసు కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా ఇబిసి, రెడ్డి, కమ్మ,ఆర్యవైశ్యులు, త దితరులకు 4యూనిట్లకు రూ.6లక్షలు, జిల్లా కాపు వెల్ఫేర్ డెవలప్‌మెంటు ద్వారా 5యూనిట్లకు రూ.16లక్షలు మంజూరైనాయన్నారు. అన్ని కార్పొరేషన్లకు 64 యూనిట్లు మంజూరైనాయన్నారు. దరఖాస్తుల పరిశీలనకు మండలఅధ్యక్షులు వీరభద్రుడు, స్టేట్‌బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు, మత్యాలపాడు స్టేట్‌బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ చంద్రమౌళి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ సుదర్శనరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆళ్లగడ్డ హుసేన్‌వలి, మండలపరిషత్ సిబ్బ ంది,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతోనే అధికదిగుబడులు

– వ్యవసాయాధికారి రంగనేతాజీ

**చాగలమర్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** రైతులు యాజమాన్య పద్ధతి ద్వారానే అధికదిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నగళ్లపాడు గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న, కొర్ర పంటలలో ఎరువుల వాడకం సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు.రైతులు సమతుల్యయాజమాన్య పద్ధతులు పాటించాలని, నత్రజని ఎరువులైన యూరియాను అధికంగా వాడటం వల్ల మొక్క పచ్చగా ఉండి చీడపీడలను ఆశిస్తుందన్నారు. ఎరువుల యాజమన్యంలో భాగంగా పొటాష్ ఎరువులను వినియోగం వల్ల మొక్క రోగనిరోధకశక్తి పెరుగుటకు సహాయపడుతుందన్నారు. దీని ఫలితంగా పీడల అభివృద్ధి తగ్గుముఖం పట్టి పంటల్లో అధికదిగుబడులు సాధించవచ్చున్నారు. ప్రభుత్వం చేపట్టిన రైతు విశిష్టనమోదు సంఖ్య ఆవశ్యకతను వివరిస్తూ రైతులు పిఎంకిసాన్, అన్నదాతసుఖీభవ, పంటబీమా వంటి పథకాలను లబ్ది పొందవచ్చునన్నారు. ఈ పథకాలు పొందాలంటే రైతు సేవా కేంద్రంలో పంటలను నమోదు చేసుకోవాని ఆయన కోరారు.

## రంజాన్ పండుగా ఏర్పాట్లుపై ఎమ్మెల్యే సమీక్షా



**ఎమ్మిగనూరు క్రైం.ఫిబ్రవరి 19ప్రభాతవార్త:** రంజాన్ మాసం ఉపవాసాలు త్వరలో ప్రారంభం అవుతున్న సందర్బంగా పట్టణంలోని వివిధ మసీదుల పెద్దలతో శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వరెడ్డి సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఈసందర్బంగా మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మసీదులు దగ్గర నెలకొన్న సమస్యలును మత పెద్దలు ద్వారా తెలుసుకొని అధికారులు ముందుగా రంజాన్ మాసం పూర్తికాక ముందే పూర్తి చేయాలని అధికారులకు అదేశాల జారిచేశారు. ముఖ్యంగా మసీదుల దగ్గర షెడ్డులు నిర్మాణాలు ప్రతి రోజు పరిశుభ్రత విద్యుత్ దీపాలు ఏర్పాటుతో పాటు పొలిస్ బదోబస్తు,ఏర్పటు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వహిద్ హుసేన్, డిఎండబ్ల్యూఓ సబియా పర్వీన్, డిఎస్పి ఉపేంద్రబాబు, పట్టణ, గ్రామీణా సిఐలు, మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షలు హుసేన్ పీరా, ఆయా మసీదుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పై గజ్జి కుక్కల.. బెడద




**- బయటవేసిన కోళ్ల వ్యర్థాలతో పెరిగిన సమస్య**
**- సమస్యకు పరిష్కారంతోపాటు తక్షణమే చర్యలు అవసరం**

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** ఆలూరు మండలంలో చెరువు సమీపంలో, స్కూళ్ల పరిసర ప్రాంతాల్లో, ఆయా రోడ్ల పై తిరిగే గజ్జి కుక్కలు వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారాయి. కోళ్ల వ్యర్థాలను చెరువులతోపాటు రోడ్ల పై బయట పారవేయడం వల్ల కుక్కలు అక్కడికి చేరి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ కుక్కలు రోగాల బారినపడి ఊహించే ప్రమాదాలు కలిగించే అవకాశం ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చెరువు సమీపంలో వేస్తున్న కోళ్ల వ్యర్థాలను ఈ కుక్కలు తింటుండడంతో కోళ్లకు సోకిన బర్డ్‌ఫ్లూ ఈ కుక్కల ద్వారా సోకుతుందోమోనన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అంతేకాకుండా ఈ కుక్కలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు భోజనం చేసే సమయంలో ఆయా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కుక్కల బెడద ప్రమాదంలో ప్రజలు :** ప్రతి రోజు వందలాది మంది ప్రజలు, వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణాలు సాగిస్తుంటారు. గజ్జితో బాధపడుతున్న కుక్కలు ఆకలితో రోడ్లు పై తిరుగుతూ ప్రయాణికుల పై దాడి చేసే స్థితికి చేరుతున్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు, అటుగా వెళ్లే వృద్ధులకు వీటి ద్వారా ప్రమాదం ఎక్కువగా ఉంది. ఇప్పటికే పలువురు కుక్కకాటుకు గురైనట్లు ప్రభుత్వ ఆసుపత్రిలో కేసులు నమోదయ్యాయి. అయినప్పటికి సంబంధిత అధికారులు ఈ సమస్య పై తగిన చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కకాటు వల్ల వచ్చే జబ్బులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. స్థానికులు పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వింత వ్యాధి సోకిన కుక్కలను పునరావాస కేంద్రాలకు తరలించి టీకాలు వేయించి నియంత్రణలోనికి తేవాలన్నారు. కుక్కల బెడద నుండి తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. ఒక వైపు బర్డ్‌ఫ్లూ, ఇంకోవైపు ఈ వింత వ్యాధి కుక్కలతో విద్యార్థులను స్కూళ్లకు పంపాలన్న భయాందోళనకు గురవుతున్నామని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఈ కుక్కల బెడద నుంచి దానితోపాటు కోళ్ల వ్యర్థాలను రోడ్ల పై, చెరువులో వేయకుండా చర్యలు తీసుకోవాలని ఇటు విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శివ స్వాములకు అన్న దానం

**ఆదోని రూరల్ ఫిబ్రవరి, 19, ప్రభాతవార్త :** ఆదోని మండల పరిధిలోని బైచిగేరి మెయిన్ రోడ్ లో శివరాత్రి సందర్భంగా శ్రీశైలం నకు కాలినడకన వెళుతున్న శివ స్వామి లకు రెండవ సంవత్సరం అన్నదానం కార్యక్రమం చంద్రశేఖర్, వీరభద్రప్ప, రాఘవ రెడ్డి, భరతకుమార్, వీరేష్, సిద్ధ, నరసప్ప, నాగేశ్వరప్ప ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదోని టిడిపి మాజీ ఇన్చార్జ్ మరియు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ, టిడిపి స్టేట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు, కపటి మాజీ సర్పంచ్ మాధవ్, మాజీ ఎంపీపీ మురళి, బాబురావు బైచిగేరి ఓంకార్, సవరయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## 21న బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

**చిప్పగిరి, ఫిబ్రవరి, 19, ప్రభాతవార్త :** చిప్పగిరి మండలంలో బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 21వ తారీఖున మండల పరిషత్ కార్యాలయంలో 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అల్లా బకాస్ తెలియజేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ, చిప్పగిరి మండలంలో, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నేమ్మకల్లు పరిధిలో, అలాగే చిప్పగిరి కెనరా బ్యాంక్ పరిధిలో ఆయా గ్రామాలకు సంబంధించిన బీసీ కార్పొరేషన్ లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరూ 21న జరిగే ఇంటర్వ్యూలకు కచ్చితంగా హాజరు కావాలన్నారు. ఆయా బ్యాంకు మేనేజర్లు హాజరై దరఖాస్తులను పరిశీలన చేస్తారన్నారు. హాజరు కాని వారు పరిగణలోకి తీసుకోబడరని తెలియజేశారు. కచ్చితంగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు



## నేటి నుంచి బీసీ కార్పొరేషన్‌కు ఇంటర్వ్యూలు

**- ఎంపీడీఓ వరలక్ష్మి**

**హాలహర్వి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త;** బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరలక్ష్మి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంలంలోని 15 గ్రామ పంచాయతీల్లో బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దాదాపు 488 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఇంటర్వ్యూలకు వచ్చే వారు ఒరిజినల్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ తదితర పత్రాలను తీసుకుని ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. ఈనెల 21వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శ్రీశైలంకు బయలుదేరిన శివస్వాములు

**దేవనకొండ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో శ్రీ శంకర దేవాలయం శివస్వాములు బుధవారం ఇరుముడి దారణ చేసి శ్రీశైలంకు బయలుదేరి వెళ్లారు. 41రోజులు మండల దీక్షలు చేపట్టిన అనంతరం శ్రీశైలంకు వెళుతున్నట్లు శివస్వాములు తెలిపారు. గ్రామస్తులు గ్రామంలో ఊరేగింపు నిర్వహించి శ్రీశైలంకు సాగనంపారు.

## నేడు బిసి కార్పొరేషన్లకు ఇంటర్వ్యూలు

**దేవనకొండ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**

నేడు స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో బిసి కార్పొరేషన్‌ల ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సూర్యనారాయణ బుధవారం విలేకర్లకు తెలిపారు. బిసి కార్పొరేషన్‌ల ఇంటర్వ్యూలకు బ్యాంక్ అధికారులు హాజరవుతారని కావున బిసి కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

## సామాన్యులకు శాపంగా మారిన కేంద్ర బడ్జెట్

**దేవనకొండ,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు శాపంగా బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బి వీరశేఖర్,సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావులు డిమాండ్ చేశారు. బుధవారం దేవనకొండలో సిపిఐ,సిపిఎం పార్టీల ఆద్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం మండల నాయకులు యూసుఫ్ అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి తిండిపెట్టే రైతులను కాపాడేందుకు,వ్యవసాయాన్ని పరిరక్షించేందుకు బడ్జెట్ కేటాయింపులు పెరగడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు రాబట్టాలని లేనిపక్షంలో రాష్ట్రంలో వామపక్షాలతో పాటు కలిసి వచ్చే శక్తులను కూడగట్టుకుని పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఎం ప్రజా సంఘాల నాయకులు అశోక్,రవి,నాగేంద్ర,పాండు,కోదండ,మహదేవ,మహేష్,శ్రీనివాసులు,గోపాల్,పెద్దయ్య,మహేంద్ర,రాము,అంజి తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రరెడ్డికి ఘనసన్మానం

**- అభిమానాన్ని చాటుకున్న నాయకులు**

**మంత్రాలయం,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డిని రచ్చుమర్రి గ్రామ టిడిపి నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు.గ్రామదేవర ఉత్సవాల సందర్భంగా బంగారమ్మదేవి దర్శనానికి విచ్చేసిన రాఘవేంద్రరెడ్డికి చెన్నైనుండి తెప్పించిన ప్రత్యేక పూలమాలతో ఘనంగా సత్కరించారు.రాఘవేంద్రరెడ్డితో పాటు ముత్తురెడ్డి.పల్లెపాడు రామిరెడ్డి,రాకేష్‌రెడ్డిలను సైతం సన్మానించారు.అనంతరం అమ్మవార్లను దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలి వీరేష్.పోలిశివ,యాగంటి ఈరన్న,హుసేని,డీలర్ హనుమంతు,తిమ్మప్ప.సాగునీటి సంఘం ఛైర్మెన్ వెంకటరాముడు,మోడల్‌స్కూల్ ఛైర్మెన్ వెంకటేష్,రాము,బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మవ్వను దర్శించుకున్న ప్రదీప్‌రెడ్డి

**మంత్రాలయం,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో వెలసిన బంగారమ్మ దేవిని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి బుధవారం దర్శించుకున్నారు.ముందుగా ప్రదీప్‌రెడ్డికి గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఘన ంగా స్వాగతం పలికారు.దేవరసందర్భంగా ప్రదీప్‌రెడ్డి దర్శనం చేసుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు.గ్రామాన్ని,గ్రామ ప్రజలను పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో కాపాడాలని ప్రదీప్‌రెడ్డి అమ్మవార్లను వేడుకున్నారు.వీరివెంట వైసిపి నాయకులు రోగప్ప,బొజ్జప్ప,శ్రీనివాసులు,నాగేష్,నరిస రెడ్డి,మేకల నారాయణ తదితరులు ఉన్నారు.

## క్షయవ్యాధి నివారణ అందరి బాధ్యత

**కొత్తపల్లె, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** క్షయవ్యాధి నివారణ అందరి బాధ్యత అని ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి జబీర్, టిబి సూపర్‌వైజర్ చెరకు రవికుమార్ అన్నారు. వారు బుధవారం మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో క్షయ వ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు క్షయవ్యాధిపై అవగాహన కలిగివున్నప్పుడే వ్యాధిని నిర్మూలించగలం అన్నారు. వ్యాధి తొలిదశలో ఉన్నప్పుడే గుర్తించి సరైన వైద్యం తీసుకున్నచో అంటువ్యాధులను నిర్మూలించవచ్చన్నారు. అనంతరం పాఠశాల అవరణ నుంచి గ్రామవీధుల్లో విద్యార్థులు వైద్యసిబ్బంది కలిసి చేయి చేయి కలుపుదాం క్షయవ్యాధిని అరికడదాం క్షయ వ్యాధి నివారణ మనందరి బాధ్యత అంటూ నినాదాలుచేస్తు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి రాజేష్, హెల్త్ అసిస్టెంట్ రాజగోపాల్, ఏఎన్ఎం సామమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ లెవెల్-2 పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం అర్బన్ శ్రీనగర్ కాలనీలో వున్న కె-4 పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవెల్-2లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రిన్సిపాల్ సుహాసిని ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అక్షర, అఖిల ప్రియ, శిశిర, చైత్ర అహమద్ అన్సారి విద్యార్థులకు సర్టిఫికెట్లు మోడల్స్, నగదు బహుమతి ప్రధానం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏజిఎం సురేష్, ఆర్ఐ రామాంజనేయులు, ప్రిన్సిపాల్ సుహాసిని, డీన్ వుశేన్‌లు పాల్గొని నగదు బహుమతులను, మెడల్స్‌ను అందజేశారు. విద్యార్థులను ఏజిఎం సురేష్ అభినందించారు.

## ఘనంగా శివాజీ జయంతి

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** నగర శివారులోని విజ్ఞాన పీఠంలో వైభవంగా శివాజీ జయంతి ఉత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ మనదేశంలో హిందూ పదపాదుషాయిగా, హిందూ హృదయ సామ్రాట్‌గా శివాజీ హిందూ రాజ్యాని స్థాపించాడని ఎందరో హిందూ రాజులకు శివాజీ ఆదర్శప్రాయుడుగా నిలుస్తాడని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మప్రసార్ ప్రముఖ్ అనంత విశ్వప్రసాద్ మాట్లాడుతూ ప్రయాగ్రాజ్‌లో మహాకుంభ మేళా జరుగుతున్నరోజుల్లో శివాజీ జయంతి నాడు విజ్ఞానపీఠంలో బోరుపాయింట్ వేయించడం ప్రయాగనుండి గంగమ్మను ఆహ్వానించడమే అన్నారు. విజ్ఞానపీఠం కార్యదర్శి పీపీ గురుమూర్తి మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మన కర్నూలు జిల్లాలో శ్రీశైలానికి విచ్చేసి శ్రీభ్రమరాంబ దేవి దగ్గర దీక్షను స్వీకరించి చక్రవర్తిగా మారాడని తెలిపారు. మాణిక్యరెడ్డి, ఎస్ రామిరెడ్డి, చంద్రమోహన్, సుదర్శనం, శ్రీనివాసులు తదివతరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

**హాలహర్వి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త;** రైతులు పంటల సాగులో సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధిస్తారని ఏఓ శివశంకర్ అన్నారు. బుధవారం మండలంలోని హాలహర్వి, గూళ్యం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు ప్రతి యేటా పంట మార్పిడి చేయాలని సూచించారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో సాగుచేసిన పంటలకు ఐతులు ఈ క్రాప్ నమోదు చేయించుకుంటే పంట నష్టపరిహారం, పంటల బీమా తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు గురుస్వామి, ఇంద్రజ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు జీవితలక్ష్యానికి ఒక ముందడుగు

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** పరీక్షలు జీవితలక్ష్యానికి ఒక ముందడుగని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్ అన్నారు. బుధవారం ననగరంలో వున్న టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యు అధ్వర్యంలో పరీక్షలు భయవ వద్దు విద్యార్థులకు అవగాహన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విద్యావేత్తలు కెవి సుబ్బారెడ్డి, మారుతి పౌరోహితం కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ సుంకన్న విద్యార్తులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్షలు అంటే భయంతో కాకుండా ఇష్టంతో చదివితే జీవితంలో అన్నిఒడుదుడుకులు అధిగమించవచ్చన్నారు. పీడీఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజానికి దేశానికి అభివృద్ధికి పునాదులు అన్నారు. చదువుతోనే ఎంతో మంది శాస్త్రవేత్తలు, మేధావులు, విద్యావేత్తలు తయారయ్యారన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు రాజు, సురేష్, అఖిల్, వెంకటేష్, కళాశాల లెక్చరర్‌లు సుబ్బారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## టి.లింగందిన్నెలో పార్వేట ఉత్సవమూర్తులకు అభిషేకం

**- 33గ్రామాల్లో పర్యటించినా నాలుగు గ్రామాల్లోనే అభిషేకం**
**- పట్టువస్త్రాలను సమర్పించిన ఉభయదారులు**



**రుద్రవరం,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉంది. ప్రతి చోట ఒక రోజు మాత్రమే పార్వేట వేడుకలు సాగుతాయి. అయితే అహోబిల క్షేత్రంలో అందుకు భిన్నంగా 33 గ్రామాల్లో 45రోజుల పాటు పార్వేట వేడుకలు సాగుతున్నాయి. పల్లకిలో కొలువైన ఉత్సవమూర్తులు గ్రామగ్రామాన భక్తుల పూజలందు కుంటున్నారు. అయితే ఉత్సవమూర్తులకు పార్వేటలో ఉయ్యాలవాడ మండలంలోని సర్వాయిపల్లె, రుద్రవరం మండలంలోని చందలూరు, లింగందిన్నె, మండలకేంద్రమైన రుద్రవరంలో అభిషేకం నిర్వహిస్తారు. అయితే ఉయ్యాలవాడ మండలంలోని సర్వాయిపల్లె గ్రామ సమీపంలోని కోనేరు వద్ద ఉత్సవమూర్తులకు అభిషేకాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. పరిసర గ్రామాల్లోని ప్రజలు ఈ అభిషేకంలో పాల్గొనడంతో పాటు అన్నప్రసాద వితరణ చేపడతారు. ఇందులో భాగంగా రుద్రవరం మండలంలోని టి.లింగందిన్నె గ్రామంలో ఉత్సవమూర్తులకు బుధవారం అభిషేకం(పులికాపం) నిర్వహించారు. అర్చకులు సంతానం, మహారన్‌శఠగోపంలు ఉత్సవ విగ్రహాలను చింతపండు, తదితర వాటితో శుభ్రం చేసి పట్టువస్త్రాలతో అలంకరించారు. ఇందులో భాగంగా ఉభయదారులైన నరసాపురం వంశీయులు రాజశేఖరరావు, ఆయన సతీమణి సుజాతమ్మ, శ్రీనివాసరావు, కళ్యాణమ్మ, మురళీధర్‌రావు,జానకమ్మ, రాఘవేంద్రరావు, పూర్ణిమ, ఉత్సవమూర్తులకు అభిషేకానంతరం పూజలు జరిపారు. ఈ సందర్భంగ నరసాపురం వంశీయులు మాట్లాడుతూ గత 500 సంవత్సరాల నుంచి వంశపారంపర్యంగా వస్తున్న ఆనవాయితీలో భాగంగా జ్వాలానరసింహ స్వామి, ప్రహ్లాదవరదస్వాములకు పులికాపం తర్వాత పట్టువస్త్రాలను సమర్పిస్తున్నామన్నారు. ఈ భాగ్యం దక్కడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది పార్వేట పల్లకి లింగందిన్నె గ్రామానికి చేరేసరికి స్వామి వారి అభిషేకానికి నీటికొరకు బావిని ఏర్పాట్లు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో నరసాపురం వంశీయులతో పాటు విఆర్ఓ రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు కేటాయించిన భూములులను వారికే ఇప్పించాలి

**క్రిష్ణగిరి,ఫిభ్రవరి19,ప్రభాతవార్త :** దళితులకు ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటీ ద్వార డి.పట్టాలు ఇచ్చి వారికి కేటాయించిన భూములను వారికే చెందేలా చెయ్యాలని యం.ఆర్.పి.యస్.యస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బొందిమడుగుల రమేశు క్రిష్ణగిరి తహసీల్దార్ చంద్రశేఖర్‌కు నాయకులతో కలిసి వెళ్లి బుధవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి భూమిలేని నిరుపేదలైనటువంటి వారికి డి.పట్టాలు ఇచ్చి భూములు ఇచ్చిందన్నారు.కొంత మంది రాజకీయనాయకులు,ధనబలం,ఆర్థిక బలం కలిగినటు వంటి వారు అదికారులతో మచ్చిక చేసుకొని వెబ్‌ల్యాండ్‌లో అడంగల్ వన్.బి మార్చేసి దాదాపు 13వేల ఎకరాలు ట్యాంపరింగ్ చేసి వేరే వారి పేరుమీద ఎక్కించుకున్నారన్నారు వాటిని పరిశీలించి దాని మీద విచారణ జరిపి నిజమైన లబ్దిదారులకు న్యాయం చేయాల ని వారు తహసీల్దార్‌ను కోరారు.ఈ సమస్యను పరిష్కరించే వరకు అర్హులైన లబ్దిదారులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాశ్ మాదిగ,పుల్లయ్యమాదిగ,శివరాముడు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఆవిష్కరణలు సృష్టించేందుకు ఎటిఎల్‌ల్యాబ్



**రుద్రవరం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** విద్యార్థులుకొత్త ఆవిష్కరణలు సృష్టించేందుకు ఎటిఎల్ ల్యాబ్ దోహదపడుతుందని రాష్ట్రకమిటీ సభ్యులు తెలిపారు. రుద్రవరం ఆదర్శ పాఠశాలలోని హటల్ టింకరింగ్(ఎటిఎల్‌ను) బుధవారం ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కోఆర్డినేట్ వెంకటేష్, జిల్లా సైన్సు కో ఆర్డినేటర్ సుందరయ్య, ఎటిఎల్ స్కూల్ ఇంచార్జి నరసింహ సందర్శించి ల్యాబ్‌లో చేసే ప్రాజెక్టులు తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రకమిటీ సభ్యులు మాట్లాడుతూ హటల్ టింకరింగ్‌ల్యాబ్ కార్యక్రమం భారతదేశం విద్యాపర్యావరణ వ్యవస్థను విప్లవాత్మకంగా మారుస్తున్న జాతీయ ఉద్యమంగా మారిందన్నారు. విద్యార్థుల అభ్యాసప్రక్రియలలో సమూలమైన మార్పు అవసరమని ప్రతి రోజు పరిశ్రమల కొత్తసాంకేతిక జోక్యాలు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న తయారీదారులను సృష్టించడానికి విద్యావ్యవస్థను సవాలు చేస్తున్నదన్నారు.. ఎటిఎల్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చేసే ప్రాజెక్టులు అంతర్జాతీయస్థాయి విజయాన్ని ప్రతి పాఠశాల అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహ, ఎటిఎల్ ల్యాబ్ ఇంచార్జి ఎస్తేరు, వైస్‌ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిరుణాల దరఖాస్తుదారులతో బ్యాంకర్ల సమావేశం

**రుద్రవరం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన రుద్రవరంలోని మండలపరిషత్ సమావేశభవనంలో బిసి కార్పొరేషన్ రుణాల దరఖాస్తుదారులతో వివిధ బ్యాంకుల బ్రాంచిమేనేజర్లు బుధవారం ఇంచార్జి ఎంపిడిఓ సుబ్రమణ్యం ఆధ్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపిడిఓ సుబ్రమణ్యం మాట్లాడుతూ మండలపరిధిలోని అన్ని గ్రామాల నుంచి బిసి కార్పొరేషన్ రుణాల కొరకు 630 దరఖాస్తులు రాగా 335మంది బ్యాంకర్ల సమావేశానికి హాజరయ్యారన్నారు. ఈ సమావేశానికి కెనరాబ్యాంకు రుద్రవరం, ఆలమూరు కెనరా బ్యాంక్, ఆళ్లగడ్డ యూనియన్ బ్యాంకు, గాజులపల్లెఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, గాజులపల్లె బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీల మేనేజర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు షద్రక్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, మండలపరిధిలోని పలు గ్రామాల సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.29 కోట్లు



**మంత్రాలయం,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఫిబ్రవరి నెలకు గాను రూ.3,29,15,105 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ వెంకటేష్‌జోషి బువారం విలేకరులకు తెలిపారు.28రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.ఇందులో బంగారం 58 గ్రాములు,వెండి 1280 గ్రాములు భక్తులు కానుకల రూపంలో సమరి ్పంచినట్లు వెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల రామకృష్ణాపురం గ్రామంలో సదరు గ్రామానికి చెందిన ఆవులకుంట్ల పెద్ద ఎల్లయ్య అనే వ్యక్తి క్వార్టర్ బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తుండగా నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య అతన్ని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి పది క్వార్టర్ (కేరళ మాల్టెడ్ ఫైన్ విస్కీ) బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ పిల్లల అభివృద్ధి, బాల్య ఆరంభ దశపై ప్రాముఖ్యత

**: ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసన్న**



**చిప్పగిరి,ఫిబ్రవరి ,19, ప్రభాతవార్త :** జ్ఞానజ్యోతి కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చిప్పగిరి ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన అన్నారు. బుధవారం స్థానిక జడ్పీ హెచ్ హై స్కూల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ప్రసన్న మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల అభివృద్ధి, బాల్య ఆరంభ దశ ప్రాముఖ్యతను జాతీయ విద్యావిధానం తెలియజేస్తుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వయసుకి తగిన ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఇసిసిఇ) ప్రీ స్కూల్ కృత్యాలు, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ అందించిన ప్రీ స్కూల్ కిట్లను ఉపయోగించడం, అంగన్వాడీ విద్యా ప్రణాళికను అమలు చేయడంలో సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీచర్లు డ్రాయింగ్ చార్ట్ వేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ టీచర్లు, మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమం.. చంద్రబాబుతోనే సాధ్యం..!



**హోళగుంద, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** ఇమామ్లకు, మోజన్లకు వేతనాల కోసం నిధులు విడుదల చేసి మైనారిటీలకు ఇచ్చిన హామీను సిఎం చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని, మైనారిటీల సంక్షేమంలో భాగంగా ఇమామ్లకు, మోజన్లకు వేతనల కొరకు నిధులు విడుదల చేయటం రాష్ట్రంలోని మైనారిటీలు గర్వించదగ్గ విషయమని మండల మైనారిటీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల మైనారిటీ నాయకులు అబ్దుల్ సుభాన్,వాహిద్, సిబిఎన్ ఆర్మీ యువ నాయకుడు మోయిన్,జాకీర్,ముల్లా వలి, డాక్టర్ ఖాసిం, శాలి అమాన్ మాట్లాడుతూ చంద్రబాబు మైనార్టీల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుంటారని, ఇందులో భాగంగా ఇమామ్లకు, మోజనులకు గౌరవ వేతనాల కొరకు నిధులు విడుదల చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా మైనారిటీలకు ఇచ్చిన హామీ ప్రకారం ఇమామ్లకు మోజనులకు గౌరవ వేతనం కోసం రూ.45 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయటం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తుంది అనడానికి నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని ఎన్నో వేల మసీదులలో పనిచేస్తున్న ఇమామ్లకు మోజనులకు గౌరవ వేతనం అందనుందని, ఇందుకు రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలంతా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.అంతేకాకుండా రంజాన్ మాసం ప్రారంభం కానుండడంతో రాష్ట్రంలో పనిచేస్తున్న ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు ఒక గంట ముందే కార్యాలయాల నుండి వెళ్లడానికి అనుమతి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కు, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ కు, ముస్తాక్ అహ్మద్ కు, ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనారిటీ నాయకులు శాలి మహబూబ్ బాషా, ఇలియాస్, అబ్దుల్ రహిమాన్,హేసన్, అమన్, సలీం, దూదేకుల సంఘం నాయకులు హుస్సేన్ పీరా, బడే సాబ్, మోలాలి, హుసేన్ సాబ్, దాదావలి, సాయిబేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ గ్రూప్స్ సాయిరాం వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు.ఫిబ్రవరి 19ప్రభాతవార్త:** ప్రజలకు వైద్యులు ప్రవెట్, ప్రభుత్వ శాఖాలలో ఉన్న వారు మెరుగైనా వైద్యం అంధిచాలని శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. బుధువారం స్థానిక వివర్స్ కాలనిలో ఏర్పటు చేసిన స్వస్థ గ్రూప్స్ సాయిరాం వైద్యశాల ప్రారంభోత్స కార్యక్రమంలో ముఖ్యతిధులుగా ఎమ్మెల్యే, డిఎస్‌పిలు పాల్గొన్నారు.ముందుగా రిబ్బన్ కట్ చేసి జ్యోతిని వెలిగించి వైద్యశాల పరికరాలను పరిశీలించారు.ముఖ్యంగా డయాలసీస్‌తో పాటు గుండెపోటు తదితర సదుపాయాలు ఏర్పాటుకు కృషి ఎంతో మంచి విశేషం అని ముఖ్యంగా రాష్ట్రంలో గతంలో పెండిగ్‌లో ఉన్న బాకాయిలు కూటమి ప్రభుత్వం వచ్చాకా విడుదల చేసి వారికి చేయూతను అందించిన ఘనత కూటమి ప్రభుత్వనికి దక్కిదన్నారు. అదేవిధంగా త్వరలో వంద పడకల వైద్యశాల నిర్మణం పూర్తి దశలో ఉందని పూర్తి అయిందింటే ప్రజలకు అత్యవసరంలో అని సదుపాయాలతో ప్రభుత్వ వైద్యశాల నందు వైద్యం దోరుకుతుందన్నారు. ముఖ్యంగా స్వస్థ గ్రూప్స్‌లో ప్రముఖ వైద్యులు రావడం సతోషకరమున్నారు.ఇలాంటివి మరెన్నో రావాలని ప్రజలకు మంచి వైద్యం అందించాలని స్వస్థ యాజమాన్యనికి తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రముఖ వాపారవేత్త చంద్రశేఖర్,నియేజికవర్గ సిఐలు,ఎస్ఐలు,డాక్టర్లు తల్లం శబరి గిరీష్, నిర్వహాకులు జహిర్,నరసింహా గౌడ్,కేఎస్ శివన్న, తదితరులు పాల్గోన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిది



**వెలుగోడు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

పేద ప్రజలు వివిధ రోగాలతో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి సిఎం సహాయనిధి ఓ వరం లాంటిందని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం వేల్పనూరులో ఆయన స్వగృహంలో వివిధ రోగాలబారినపడి చికిత్సచేయించుకున్న 18 మంది లబ్దిదారులకు సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.15 లక్షల చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో సిఎం సహాయ నిధి నుంచి ఎంతోమందికి లబ్దిచేకూరిందన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుపేదల అభ్యున్నతికి ఎల్లప్పుడు కృషిచేస్తు వారికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా ఎన్నో పథకాలను రూపొందిస్తు ముందుకు సాగుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో అయా గ్రామాల తెదేపా నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# భానకచర్ల గ్రామానికి రూ.30 లక్షల నిధులు

**- నూతన సచివాలయాన్ని ప్రారంభించి, సీసీ రోడ్డుకు భూమిపూజచేసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** భానకచర్ల గ్రామాభివృద్ధికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. బుధవారం భానకచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ ప్రారంభోత్సవం, సీసీ రోడ్ల నిర్మాణ పూజకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయి సర్పంచ్ ఆవుల జయసుధతో కలిసి సచివాలయాని న్ ప్రారంభించారు. అనంతరం సచివాలయానికి రూ.4 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం నిర్మాణం పూర్తి అయినప్పటికి కొన్ని సమన్వయ లోపాల కారణాల వల్ల ప్రారంభానికి నోచుకోలేదని వాటిని పరిష్కరించి నేడు ఘనంగా సచివాలయ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింద న్నారు. భానకచర్ల గ్రామానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని వీటికి సంబంధించి పనుల తీర్మాణాలను సర్పంచ్ చేరవేయాలన్నారు. అదేవిధంగా సాగు, నీటికి రాయలసీమకు ప్రధాన గేట్‌వే నందికొట్కూరు నియోజకవర్గం అన్నారు. శ్రీశైలం బ్యాక్‌వాటర్ కృష్ణాజలాలను పోతిరెడ్డిపాడు నుండి భానకచర్ల క్రాస్ హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమ జిల్లాలకు వెళ్తుతుందన్నారు. భానకచర్ల ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో ఉందన్నారు. గోదావరి జలాలను భానకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమ జిల్లాలకు సాగునీరు అందించి సీమను సస్యశ్యామలం చేయడమే ముఖ్యమంత్రి జీవిత ఆశయం అన్నారు. ఈప్రాంతంలో ప్రభుత్వభూములను సేకరించి పరిశ్రమలు స్థాపించేందుకు, సోలార్‌హబ్‌లు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలు వస్తే ఈప్రాంతంలో యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. భానకచర్లను అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం సర్పంచ్ ఆవుల జయసుధ మాట్లాడుతూ మా గ్రామాభివృద్ధికి ముందుకు వచ్చి నిధులు మంజూరు చేయడం పట్ల, సచివాలయ ప్రారంభోత్సవానికి వచ్చినందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పారిశ్రామికవేత్త ఆవుల నారాయణరెడ్డి, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడిఓ చంద్రశేఖర్, టిడిపి నాయకులు మాండ్ర సురే ంద్రనాథ్‌రెడ్డి, పల్లాని మహేశ్వర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, హరినాధ్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్‌రెడ్డి, గోవిందు, కృష్ణయ్య, లక్ష్మీకాంతరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ నరసింహులు, కాంట్రాక్టర్ యుగంధర్‌రెడ్డి, వివిధ గ్రామాల టిడిపి నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలు బాగున్నాయి..: ఎమ్మెల్యే జయసూర్య



**మిడుతూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలు చాలా బాగున్నాయని, ఇదే పరిస్థితి కొనసాగాలని, ఏమైనా మీకు సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకొని రావాలని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. మిడుతూరులోనీ సామాజిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్ సమాఖ్య అభివృద్ధి సమావేశం జరిగింది. ముందుగా ఆసుపత్రి ఆవరణలో దంత సంరక్షణ ఓపీని, తల్లి పాలు ఇచ్చి గదిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లతోపాటు, వైద్య సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే ఇలాంటి పేరు రావడం జరుగుతుందని ఇది అందరి కృషి అని అన్నారు. ఇంకా అభివృద్ధికి అవసరమైన పనులు ఏవైనా ఉంటే తమ దృష్టి తీసుకొని వస్తే పై అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించి, అభివృద్ధికి పాటుపడుదామని అన్నారు. అదేవిధంగా త్వరలో ఆరోగ్య కేంద్రానికి ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది, డాక్టర్ రాగానే ఫ్రీ డెలివరీలతోపాటు, తప్పని పరిస్థితుల్లో అవసరమైతే, సిజరింగ్ సేవలు కూడా ఇక్కడ వినియోగించుకునే విధంగా అన్ని సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, హాస్పిటల్ సమైక్య అభివృద్ధి నెంబరు వంగాల శివరామిరెడ్డి, రామేశ్వర రెడ్డి, సర్పంచ్ జయ లక్ష్మమ్మ, మాండ్ర సురేంద్ర నాథరెడ్డి, సర్వోత్తమ రెడ్డి, డాక్టర్లు తిరుపతి, భరత్ కుమార్ ,శారద ,వైద్య సిబ్బంది, సత్యనారాయణ, మూర్తు జావలి, గీత, సూర్యం ,సువేద, శ్రీజ, జబీనా ,ఇతర వైద్య సిబ్బంది, తహసిల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో దశరథ రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అందత్వ నివారణే లక్ష్యం:

**ఆదోని పిబ్రవరి 19, ప్రభాతవార్త:** అందత్వ నివారణే లక్ష్యంగా మా ప్రభుత్వము పని చేస్తున్నందనీ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అన్నారు . బుధవారం స్థానిక మున్సిపల్ హైస్కూల్ నందు జిల్లా అందత్వ నివారణ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యార్థులకు కళ్ళ జోడు పంపిణి కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ మా ప్రభుత్వము లో అందత్వ నివారణ సంస్థ ద్వారా అంధత్వాన్ని నివారించేందుకు, కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తాయని అందత్వ నివారణ సంస్థలు చేసే పనులు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం, స్కూల్ పిల్లలకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయటం జరుగుతున్నదని తెలియజేశారు. అందులో భాగంగా ఈరోజు మున్సిపల్ హైస్కూల్ నందు పిల్లలందరికీ కంటి టెస్టు చేసి వారికి అవసరమైనటువంటి కళ్ళజోడు నందు మా ప్రభుత్వం నుండి ఉచితంగా విద్యార్థులందరికీ అందజేస్తున్నామని ఎమ్మెల్యే పార్థసారధి తెలిపారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని చదువుల్లో రాణించాలంటే కళ్ళు సరిగ్గా పనిచేయాలని అందుకే మా ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి చెట్లు చేస్తామని అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోడి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రతి ఒక్క పేద విద్యార్థికి ఉపయోగపడే వారు చదువులో రాణించడానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసుధన్ ,మునిసిపల్ చైర్మన్ శాంతి ,మునిసిపల్ కమీషనర్ ,జిల్లా అధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ధోభిఘాట్ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

**: ఎమ్మెల్యే పార్థసారథి.**



**ఆదోని పిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఆదోని పట్టణంలోని దోబీ ఘాట్లో సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అన్నారు.బుధవారం ఆదోని రాంజల దగ్గర ఉన్నటువంటి ధోబి గాట్ ని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ రజక కుల వృత్తి చెందిన వారందర్నీ అభివృద్ధి లోకి తీసుకురావడానికి పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని తెలిపారు. రజకులకు అవసరమైన దోభి ఘాట్ నందు ఇప్పటికే అవసమైన నీటి అందిస్తున్నామని , ఇస్త్రీ చేసుకొనే వారికి కూడా మంచి ఇస్త్రీ పెట్టేలను వారికి అందించి వారి వృత్తి నీ వారూ సంతోషంగా చేసుకొని అభివృద్ధికీ తోడ్పడుతామని అన్నారు.ఖచ్చితంగా దోభి ఘాట్ ను అభివృద్ధి చేసీ చూపిస్తామని అన్నారు.రజక కార్పోరేషన్ చైర్మన్ సావిత్రి, రజక కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

**- భక్తులను ఆశీర్వదించిన పీఠాధిపతి**



**మంత్రాలయం,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులుబుధవారం ప్రత్యేక పూజలు చే:శారు.ఉదయం నుండే సుప్రభాతసేవ,నిర్మల విసర్జనసేవ,రాయర పాదపూజ, అష్టోదకం,కనకాభిషేకం నిర్వహించారు.అనంతరం మూలరాముల పూజచేసని భక్తులను ఆశీర్వదించారు.మహా మంగళ హారతులిచ్చి న స్వామివారి ఆశీర్వాదం పొందారు.సాయంత్రం శ్రీమఠం మాఢవీధుల్లో అశేష భక్తులమధ్య చెక్క,వెండి,స్వర్ణ రథాలపై ఉంచి ఊరేగించారు.భక్తులకు తప్త ముద్రధారణ చేశారు.అనంతరం ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## ప్రతి వీధిలో పారిశుద్యం పకడ్బందీగా నిర్వహించాలి

**- నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు**



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** నగరంలో ప్రతి వీధి చివరి వరకు పారిశుద్య పనులను పకడ్బందిగా నిర్వహించాలని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అదేశించారు. బుధవారం ఆయన నగరంలో అదిత్యనగర్, సంపత్‌నగర్, గురు రాఘవేంద్ర నగర్, బిర్లా కాంపౌండ్, అలాగే వడ్డేగిరి కేవిఆర్ గార్డెన్స్ కాలనీ సమీపంలోని హంద్రినది పరివాహక ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్య జంగిల్ క్లియరేన్స్ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జన నివాసాలతో పాటు సమీపంలో ఉన్న నది పరివాహక ప్రాంతాల్లో ఖాళీ స్థలాలను సైతం శుభ్రంగా ఉంచాలని పిచ్చి మొక్కలు ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పారిశుద్యానికి సంబంధించి ప్రజల నుండి పదే పదే ఫిర్యాదులు రానీయొద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఏఈ మహేష్, పారిశుద్య తనిఖీదారులు అనిల్‌కుమార్ ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌కు ఘన సన్మానం



**నంద్యాల, పిబ్రవరి 19,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌ను నంద్యాల జిల్లా ఇమాముల సంఘం నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.రాష్ట్రం ప్రభుత్వం మశీదుల్లో విదులు నిర్వహిస్తున్న ఇమాములు మౌజనల గౌరవ వేతనాల కోసం రూ 45కోట్ల రూపాయల నిదులను మంజూరు చేసింది. ఈ ప్రతిష్టాత్మక నిర్ణయం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 10000 మందికి లబ్దిచేకూరుతుంది. 5000మంది ఇమాములు 5000మంది మౌజనుల గత అరునెలల గౌరవ వేతనాన్ని అందుకోనున్నారు. ఈ నిదుల మంజూరులో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర న్యాయశాఖ, ముస్లీంమైనార్టిసంక్షేమ శాఖమంత్రి నశ్యం మహమ్మద్ ఫరూక్‌ను నంద్యాల జిల్లా ఇమాములు సంఘం ఇస్లామిక్ విద్యావేత్తలు మత పెద్దలు మంత్రిని బుదవారము సన్మానించారు.ఈ సందర్భముగా ఇమాములు సంఘం అద్యక్షులుహాఫిజ్ అంజద్ బాషా సిద్దికి మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం మైనార్టిల సంక్షేమానికి కట్టుబడిఉందనిప్రశంసించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారములో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ముస్లీం మతగురువుల గౌరవ వేతనాల కోసం రూ 45కోట్లు విదుదల చేయడము మైనార్టిల సంక్షేమానికి అయన ఇస్తున్న ప్రాదాన్యతను ప్రతిబింబిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మైనార్టి సంక్షేమానికి ప్రాముఖ్యతనిస్తూ మీరిచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేస్తున్నామని అన్నారు. అదేవిదముగా ముస్లీములు సహా అన్ని వర్గాల అబివృద్ధికి మీ పాలన అంకిత బావముతో కొనసాగాలని మౌఇనార్టిలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయ్యాలని అశిస్తున్నారు. అలాగే మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల, కర్నూలు జిల్లా మైనార్టి సంక్షేమ అతికారి సబిహాపర్వీన్ తెలుగుదేశం నాయకులు యన్‌యండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రి - మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**- రూ.25లక్షలు సొంత నిధులు అత్యాధునిక పరికరాల పంపిణీ**



**అవుకు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ప్రభుత్వాసుపత్రికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి తన సొంత నిధులతో అత్యాధునిక మెడికల్ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన సమయంలో అత్యాధునిక మెడికల్, అత్యవసర పరికరాల కొరత గురించి ఆసుపత్రి వైద్యులు తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఒడిదుడులకు వల్ల సొంత నిధులు రూ.25లక్షలతో డెంటల్ పరికరాలు మరియు మూడు రకాల ఇతర మెడికల్ పరికరాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా అవుకు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. భవిష్యత్తులో ఏ అవసరమున్నా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల టీడీపీ అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి, సీనియర్ నాయకుడు ఐ.వి.పక్కీరరెడ్డి, చల్లా విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా..

**: ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి**



**హాలహర్వి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** కార్యకర్తలకు అండగా ఉంటానని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అన్నారు. బుధవారం మండలంలోని బాపురంలో ఓ వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలపై టీడీపీ నాయకులు దాడులు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. టీడీపీ నాయకులు వైఎస్సార్సీపీ కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాల్లో మమమళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం తదితర హామీలు ఇచ్చి సీఎం చంద్రబాబు ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. వైఎస్సార్సీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు చెన్నప్ప, బసవరాజు, నాగ, శివరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మవ్వను దర్శించుకున్న టిడిపి ఇంఛార్జ్

**- అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో వెలసిన బంగారమ్మ దేవిని మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ముందుగా రాఘవేంద్రరెడ్డికి గ్రామ టిడిపి నాయకులు,కార్యకర్తలు,ఘన ంగా స్వాగతం పలికారు.దేవర సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి దర్శనం చేసుకున్నారు. అనంతరం బంగారమ్మ,దేవమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాన్ని,గ్రామ ప్రజలను పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో కాపాడాలని రాఘ వేంద్రరెడ్డి అమ్మవార్లనువేడుకున్నారు. వీరివెంట టిడిపి నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి,రాకేష్‌రెడ్డి,పోలి వీరేష్,శివ,బొజ్జప్ప, అయ్యన్న, రామకృష్ణ, గోవిందు, శివ,కడతట్ల శివ,హుసేని, డీలర్ హనుమంతు, నరసింహులు, సాగునీటి సంఘం ఛైర్మెన్ వెంకటరాముడు, మోడల్‌స్కూల్ ఛైర్మెన్ వెంకటేష్,తిమ్మప్ప తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**- మంత్రాలయం సిఐ రామాంజులు**



**మంత్రాలయం,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:** ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థు లందరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మంత్రా లయం సిఐ పుల్లెం రామాంజులు అన్నారు. బుధవారం మంత్రా లయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహనసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల వద్దనుండి ఫోన్‌లు వస్తే రిసీవ్ చేయకూడదన్నారు.మీ బ్యాంకు ఖాతాకొరకు ఓటిపి చెప్పమని ఎవరైనా అడిగితే ఇవ్వకూడదన్నారు.కెవైసి,డిజిటల్ అరెస్టు తదితర అంశాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు.సైబర్‌నేరాలపై ప్రతి విధ్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం హంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజవంశస్థుడు త్రివిక్రం వర్మ పార్థివదేహానికి నివాళులు

**- మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**అవుకు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** అవుకు తిమ్మరాజు వంశస్థుడైన త్రివిక్రం వర్మ(64) గుండెపోటుతో సోమవారం రాత్రి మరణించాడు. సోమవారం రాత్రి ఇంట్లో హఠాత్తుగా కిందపడిపోవడం వల్ల కుటుంబ సభ్యులు అవుకు ప్రభుత్వాసుపత్రికి తరలించగా గుండెపోటుతో మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి త్రివిక్రం వర్మ పార్థివదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

## యల్.నగరంలో ఘనంగా మారెమ్మ-పెద్దమ్మ దేవర

**- దేవర కార్యక్రమానికి వేర్వేరుగా హాజరైన మాజీ ఎమ్మెల్యేలు కోట్ల సుజాతమ్మ, కంగాటిశ్రీదేవి...**



**వెల్దుర్తి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త** మండల పరిధిలోని యల్.నగరం గ్రామంలో దాదాపు 30 సంవత్సరాల తర్వాత గ్రామపెద్దలు, రైతులు కలిసి మారెమ్మ,పెద్దమ్మ దేవర పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు.వేకువజామున నుంచి మారెమ్మ,పెద్దమ్మ,సుంకులమ్మ,కరెమ్మ,సవారమ్మ అమ్మవార్లకు భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై పూజలు చేసి తమ మొక్కు తీర్చుకున్నారు.ఈ దేవర కార్యక్రమానికి గ్రామనాయకులు,మాజీ జడ్పీటిసి దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి ఆహ్వానం మేరకు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవమ్మ వారి కుటుంబసభ్యులు కంగాటి వాసంతమ్మ, భువనేశ్వరమ్మ,కంగాటి రాంమోహన్‌రెడ్డిలు,హాజరై మారెమ్మ, పెద్దమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి బయలుదేరి వెళ్లిపోయారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, బొమ్మనపెద్దిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,నాయకులు రత్నాపల్లి రమణారెడ్డి, మధుసూధన్‌రెడ్డి,అనంతరెడ్డి,రాధాక్రిష్ణారెడ్డి,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, శ్రీరాంరెడ్డి,మదార్‌పురం రాంభూపాల్‌రెడ్డి,బుక్కాపురం శంకర్‌రెడ్డి, వెంకటనాయుడు, జి.యస్.ఆరిఫ్,కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

**- దేవర కార్యక్రమానికి జిల్లా,మండల తెదేపా నాయకులు హాజరు...**

యల్.నగరం గ్రామంలో జరిగిన మారెమ్మ,పెద్దమ్మ దేవర కార్యక్రమానికి గ్రామపెద్దలు,తెదేపా నాయకులు దేశాయ్ విజయమోహన్‌రెడ్డి ఆహ్వానం మేరకు జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్‌లతో పాటు మండల తెదేపా నాయకులు,కార్యకర్తలు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌రెడ్డి,మహిధరరెడ్డి,మురళిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులు తప్పనిసరిగా శ్రమ కార్డులు పొందండి

**- లేబర్ కమిషనర్ బషిరున్నిసాబేగం,**



**నంద్యాల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి** చిరువ్యాపారులు తప్పనిసరిగా శ్రమకార్డులు పొందాలని లేబర్ కమిషనర్ బషిరున్నిసాబేగం సూచించారు. చిరువ్యాపారుల సంక్షేమ సంఘం, ఆల్‌మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నంద్యాలలోని అల్‌మదర్ కంప్యూటర్ సెంటర్‌లో శ్రమకార్డు నమోదును లేబర్ కమిషనర్ బషిరున్నిసాబేగం, లేబర్ ఆఫీసర్ సమీర్ ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులైన చిరువ్యాపారులు, భవననిర్మాణ కార్మికులు తప్పని సరిగా శ్రమకార్డు నమోదు చేసుకుంటే బహుళ ప్రయోజనాలు పొందవచ్చునన్నారు. నమోదు చేసుకున్న వారు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.2లక్షల ఆర్థికసాయం అందుతుందన్నారు. గాయపడిన, అంగవైకల్యం కలిగిన రూ.2లక్షల ఆర్థికసాయం పొందవచ్చునన్నారు.కేంద్రప్రభుత్వ పథకాలకు శ్రమకార్డు ఉన్న వారు అర్హులన్నారు. ఉచిత నమోదు కార్యక్రమం చేపట్టిన ఆల్‌మదర్ ఫౌండేషన్ ఆకుమల్ల రహీంకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆకుమల్ల రహీం మట్లాడుతూ 200మంది చిరువ్యాపారస్తులు శ్రమకార్డుకు నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్‌మదర్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్లరహీం,చిరువ్యాపారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, వివిధ సంఘాల నాయకులు జానోజాగోజాతీయకార్యదర్శి మహబుబ్‌బాష, కూరగాయల మార్కెట్ అధ్యక్షులు ఆర్షద్‌బామ్, క్రిస్టియన్ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానయ్య, జిల్లా అధ్యక్షులు అల్తాఫ్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ యూనివర్శిటి వీసీగా బాధ్యతలు



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్‌గా ఆచార్య వి వెంకటబసవరావు బుధ వారం బాధ్యతలు చేప ట్టారు. ఆచార్య బసవరావు హైదరాబాద్‌లోని ఉస్మాని యా యూనివర్శిటిలో కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్‌గా విధులు 2024 జూలైలో పదవీవిరమణ చేశారు. వీసీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వర్శిటి ఆచార్యులు, అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో ఆచార్య బసవరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాయలసీమ విశ్వవిద్యాలయ వీసీగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే మూడేళ్ళ కాలంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి పారదర్శకంగా ఉంటూ శక్తివంచనలేకుండా కృషిచేస్తానని హామి ఇచ్చారు. విసిగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య వి బసవరావును వర్శిటి రిజిస్ట్రార్ డాక్టర్ విజయ్‌కుమార్ నాయుడు, సిడిసి డీన్ ఆచార్య సివి కృష్ణారెడ్డి, డైరెక్టర్ అఫ్ అడ్మిషన్స్ అచార్య ఎన్ నరసింహులు, డీన్ అఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య పివి సుందరానంద, ఆచార్య విశ్వనాథ్‌రెడ్డి తదితరులు

## చెట్ల మల్లాపురంలో విగ్రహా, ధ్వజస్తంభ ప్రతిష్ట



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** కల్లూరు మండలం చెట్లమల్లాపురం గ్రామంలో శ్రీమహాగణపతి కుమారస్వామి, నందిశ్వర, పూర్వక పార్వతి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయ సముదాయం నందు విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మరియు శ్రీశ్రీశ్రీ సుంకుల పరమేశ్వరి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గ్రామ సర్పంచ్ భూపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, చాకలి మధు, పురుషోత్తంరెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకటరమణ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి**



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** పేద బడుగు బలహీనవర్గాల వర్గాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహం నందు బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. మండలంలోని వెంగల్‌రెడ్డిపేట గ్రామానికి చెందిన దూదేకుల మౌలాలికి గ్రామ నాయకుడు వెంగల్‌రెడ్డిపేట శ్రీనివాసులు ఆధ్వర్యంలో రూ.5.35 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పేద బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడం ముఖ్యలక్ష్యమని అందుకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో వెంగల్‌రెడ్డిపేట టిడిపి నాయకులు రామకృష్ణ, తోట శ్రీనివాసులు, పుశేనయ్య, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.